విద్యార్థినులకు నగదు బహుమతి అందజేత



కలెక్టర్‌ చేతుల మీదుగా నగదు బహుమతి అందుకుంటున్న విద్యార్థినులు

మూసాపేట: పదో తరగతి ఫలితాల్లో మూసాపేట ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థినులు జే. సోనియా జిల్లా ప్రథమ స్థానం, సీహెచ్‌. త్రివేణి ద్వితీయ స్థానంలో నిలిచింది. దీంతో స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా మేడ్చల్‌ జిల్లా కలెక్టర్‌ మను చౌదరి విద్యార్థులను అభినందించి రూ. 10 వేల నగదు బహుమతిని శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో డీఈఓ విజయకుమారి, ప్రధానోపాధ్యాయుడు కృష్ణకుమారి, అధికారులు పాల్గొన్నారు.

గణేశ్‌ నవరాత్రులను ప్రశాంతంగా జరుపుకోవాలి

మూసాపేట: గణేశ్‌ నవరాత్రులను ప్రశాంతంగా జరుపుకోవాలని సైబరాబాద్‌ జాయింట్‌ కమిషనర్‌ గజరావు భూపాల్‌ అన్నారు. కూకట్‌పల్లి ఐడీఎల్‌ చెరువు వద్ద వినాయక నిమజ్జనానికి సంబంధించి వాహనాల పార్కింగ్‌ స్థలం, పోలీస్‌ బందోబస్తు, ట్రాఫిక్‌ను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్తుల భద్రత ముఖ్యం అని, ప్రశాంతంగా నవరాత్రులు, నిమజ్జనం జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో బాలానగర్‌ జోన్‌ డిప్యూటీ కమిషనర్‌ సురేశ్‌ కుమార్‌, ట్రాఫిక్‌ మేడ్చల్‌ డీసీపీ రాజన్‌ రతన్‌ కుమార్‌, కూకట్‌పల్లి ఏసీపీ రవికిరణ్‌ రెడ్డి, కూకట్‌పల్లి సీఐ వీ సుబ్బారావు, సబ్‌ఇన్‌స్పెక్టర్లు, పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు బానిస కావద్దు



మూసాపేట: మత్తు పదార్థాలకు బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని కూకట్‌పల్లి సీఐ వెంకట సుబ్బారావు అన్నారు. కూకట్‌పల్లిలోని పలు ప్రాంతాల్లో షాపింగ్‌ మాల్స్‌, వాహనాల షోరూంలు తదితర ప్రాంతాల్లో శుక్రవారం మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాలు సేవిస్తూ పట్టుబడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా వారి ఆరోగ్యం, కుటుంబం కూడా చిన్నాభిన్నమవుతుందన్నారు. కార్యక్రమంలో సబ్‌ ఇన్‌స్పెక్టర్‌ గిరీశ్‌ కుమార్‌ తదితరులు పాల్గొన్నారు.

ఏసీపీ నరేశ్‌ రెడ్డికి ఇండియన్‌ పోలీస్‌ మెడల్‌



సీఎం నుంచి అవార్డు అందుకుంటున్న ఏసీపీ

బాలానగర్‌: సైబరాబాద్‌ కమిషనరేట్‌ పరిధిలోని బాలానగర్‌ డివిజన్‌ ఏసీపీ పింగిలి నరేశ్‌ రెడ్డికి అరుదైన గౌరవం దక్కింది. జాతీయ స్థాయిలో భారత ప్రభుత్వం ఇచ్చే ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్‌ పోలీస్‌ మెడల్‌కు ఎంపికయ్యారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలు, శాంతి భద్రత పరిరక్షణలో చురుకైన పాత్ర పోషించినందుకు భారత ప్రభుత్వం ఆయనను ఇండియన్‌ పోలీస్‌ మెడల్‌కు ఎంపిక చేసింది. శుక్రవారం గోల్కొండ కోటలో జరిగిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్‌ రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. అవార్డు రావడం ఆనందంగా ఉందని తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. బాలానగర్‌ డీసీపీ సురేశ్‌ కుమార్‌, ఏడీసీపీ సత్యనారాయణ, డివిజన్‌ ఇన్‌స్పెక్టర్లు, పోలీస్‌ అధికారులు, సిబ్బంది ఏసీపీకి అభినందనలు తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి



మహమ్మద్‌ షాదుల్లా (ఫైల్‌)

మోతీనగర్‌: అనుమానాస్పదంగా యువకుడు మృతి చెందిన ఘటన అల్లాపూర్‌ పోలీస్‌స్టేషన్‌ పరిధిలో జరిగింది. స్థానిక సీఐ సామాల వెంకటరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. రాజీవ్‌గాంధీ నగర్‌కు చెందిన మహమ్మద్‌ షాదుల్లా (27) ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనోపాధి పొందుతున్నాడు. భార్య, కుమార్తె ఉంది. శుక్రవారం ఉదయం సుమారు 9 గంటల సమయంలో ఇంట్లో అనుమానాస్పదంగా మృతి చెందాడు. కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. వారు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాతే కేసు వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అల్లాపూర్‌ పోలీస్‌స్టేషన్‌ ఎస్‌ఐ మాజీద్‌ ఆలీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



కేపీహెచ్‌బీలో జాతీయ జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే మాధవరం



ఆల్విన్‌కాలనీలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్‌ ..



శేషాద్రినగర్‌లో.. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, కార్పొరేటర్‌



మూసాపేటలో..

మువ్వన్నెల రెపరెపలు

ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

నియోజకవర్గవ్యాప్తంగా 79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేట్‌ కార్యాలయాలు, విద్యా సంస్థలు, పారిశ్రామికవాడలు, బస్తీలు, కాలనీల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. పలుచోట్ల త్రివర్ణ పతకంతో భారీ ర్యాలీ చేపట్టారు. మరోవైపు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

– కూకట్‌పల్లి (జోన్‌ బృందం)



జేఎన్‌టీయూహెచ్‌లో ఉపకులపతి కిషన్‌ కుమార్‌ రెడ్డి తదితరులు



కేపీహెచ్‌బీ గాంధీ విగ్రహం వద్ద..



గాయత్రీనగర్‌ చౌరస్తాలో అల్లాపూర్‌ డివిజన్‌ కార్పొరేటర్‌..



మోతీనగర్‌ వార్డు కార్యాలయంలో..



కేపీహెచ్‌బీకాలనీలో వైసీపీ నాయకులు నాగిరెడ్డి, సుబ్బారెడ్డి



ఫతేనగర్‌లోని పార్టీ కార్యాలయం వద్ద కార్పొరేటర్‌ సతీశ్‌ గౌడ్‌..



సేవాలాల్‌నగర్‌లో బాలాజీనగర్‌ కార్పొరేటర్‌ ..



జీఎస్‌ఆర్‌నగర్‌లో ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్‌ ..



కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయం వద్ద ..



ఆల్విన్‌కాలనీ, ఎల్లమ్మబండలో ..



వివేక్‌నగర్‌లో సీఐటీయూ నాయకులు



వివేకానందనగర్‌ కార్పొరేటర్‌ కార్యాలయం వద్ద ..



మాధవీనగర్‌ వినాయక మండపం వద్ద..



బాలానగర్‌లోని జడ్పీ పాఠశాలలో కార్పొరేటర్‌ రవీందర్‌ రెడ్డి.



ఆంజనేయనగర్‌ చౌరస్తాలో మాజీ కేంద్రమంత్రి సర్వే ..



హైదర్‌నగర్‌ డివిజన్‌లో కార్పొరేటర్‌ శ్రీనివాసరావు..



లులుమాల్‌లో..



భాగ్యనగర్‌ కాలనీలో..



జాతీయ జెండాను ఎగురవేసిన గొట్టిముక్కల వెంకటేశ్వరరావు



బాలాజీనగర్‌ డివిజన్‌లో వైసీపీ అధికార ప్రతినిధులు యాంకర్‌ శ్యామల, వెంకటరెడ్డి



కూకట్‌పల్లి జోనల్‌ కార్యాలయంలో ..



బీఆర్‌ఎస్‌ కార్యాలయం వద్ద కార్పొరేటర్‌ నర్సింహాయాదవ్‌



హస్మత్‌పేటలో ..

కళాసిల్క్‌ ఎగ్జిబిషన్‌కు ఆదరణ





కొనుగోలు చేస్తున్న మహిళలు

మోతీనగర్‌: మోతీనగర్‌ కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన చేనేత హస్తకళ ప్రదర్శన కళాసిల్క్‌కు విశేష స్పందన వచ్చింది. మేళాలో ఆంధ్రప్రదేశ్‌, అసోం, ఛత్తీస్‌ఘడ్‌, జమ్మూకాశ్మీర్‌, రాజస్థాన్‌, ఉత్తరప్రదేశ్‌ రాష్ట్రాల్లో తయారు చేసిన వివిధ రకాల చీరలు అందుబాటులో ఉన్నాయి. హర్యానా బెడ్‌ షీట్స్‌, కుర్తి డ్రెస్‌ మెటీరియల్స్‌, డోర్‌ కర్టెన్స్‌, జైపూర్‌ స్టోన్‌ జువెలరీ, వుడెన్‌ హ్యాండ్‌ క్రాఫ్ట్‌ బంజారా కోల్‌కత్తా బ్యాగులు, జైపూర్‌, ఒడిస్సా పెయింటింగ్‌లు, వివిధ రకాల గృహోపకరణాలు అందుబాటులో ఉన్నాయని, సామాన్యుల నుంచి సంపన్నుల వరకు అందరికీ అందుబాటులో ఉండే ధరల్లోనే లభిస్తాయని నిర్వాహకులు తెలిపారు. అన్ని రకాల క్రెడిట్‌, డెబిట్‌ కార్డులపై కొనుగోలు చేయవచ్చన్నారు. ఈ మేళా కొన్ని రోజులు మాత్రమే ప్రతిరోజు ఉదయం 10 నుంచి రాత్రి 9 గంటల వరకు అందుబాటులో ఉంటుందని నిర్వాహకుడు వినోద్‌ జైన్‌ పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ వారానికి ఒక్కసారైనా ఖాదీ వస్త్రాలను ధరించాలని ఆయన కోరారు.

‘నా ఆరోగ్య సవాల్‌’ కార్యక్రమం షురూ



కూకట్‌పల్లి: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించేందుకు శ్రావణి హాస్పిటల్స్‌ ‘నా ఆరోగ్య సవాల్‌’ అనే ప్రత్యేక కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించింది. ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు శారీరక శ్రమ, ముఖ్యమైన ఆరోగ్య పరీక్షలు, కృత్రిమ మేధా సహాయంతో వైద్య విశ్లేషణను అందిస్తున్నారు. ఇందులో భాగంగా ఆగస్టు 25 వరకు వారి కేంద్రాల్లో సీబీపీ, బీపీ, ఆబీఎస్‌, ఈసీజీ పరీక్షలు ఉచితంగా అందించనున్నారు. కార్యక్రమాన్ని రిటైర్డ్‌ పోలీస్‌ అధికారి చెట్టుపల్లి మల్లికార్జున, ప్రముఖ వ్యాపారవేత్త టి. జయపాల్‌ ప్రారంభించారు. మై హెల్త్‌ చాలెంజ్‌లో పాల్గొనే ముందు 7 వేల అడుగులు నడవాలి. తర్వాత శ్రావణి ఆసుపత్రిలో బీపీ, రక్తంలో చక్కెర స్థాయి, ఈసీజీ పరీక్షలు చేయించుకోవాలి. మీ పరీక్షల ఫలితాలను డాక్టర్‌ తార అనే కృత్రిమ మేధస్సు పరిశీలిస్తుంది. ఫలితాలు బాగుంటే హెల్తీ వారియర్‌ సర్టిఫికెట్‌ అందజేస్తారు. అలాగే లక్కీ డ్రా ద్వారా ఉచితంగా ఫస్ట్‌ ఎయిడ్‌ కిట్లు కూడా బహుమతిగా అందజేశారు. కార్యక్రమంలో కేపీహెచ్‌బీ, మాదాపూర్‌ కేంద్రాల నుంచి వైద్యులు నవీన్‌ చెట్టుపల్లి, ప్రసాద్‌ సీలం, జే రవికిరణ్‌, జీ దీప్తి, రాహుల్‌ రెడ్డి, హరీశ్‌, నల్లపాటి సౌజన్య, సుధీర్‌ కుమార్‌ పోతు, పీ శ్రీనివాసులు, విశ్వజిత్‌ తదితరులు పాల్గొన్నారు.

నేడు శోభాయాత్ర

మూసాపేట: మూసాపేటలో వీహెచ్‌పీ ఆవిర్భావ వేడుకలు, శ్రీ కృష్ణజన్మాష్టమి వేడుకలు నేడు నిర్వహించనున్నట్లు శాఖ ప్రతినిధి జీవన్‌ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 6 గంటలకు జనతానగర్‌ హనుమాన్‌ ఆలయం నుంచి కూకట్‌పల్లి శివాలయం వరకు శోభాయాత్ర ఉంటుందన్నారు. వీరబ్రహ్మేంద్ర స్వామి పీఠాధిపతులు విశ్వ బ్రహ్మ వీరధర్మజ స్వామి పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు.

పాత నేరస్తులపై నిఘా



మాట్లాడుతున్న బాలానగర్‌ ఏసీపీ నరేశ్‌ రెడ్డి

బాలానగర్‌: పాత నేరస్తులపై నిఘా ఉంటుందని బాలానగర్‌ డివిజన్‌ ఏసీపీ నరేశ్‌ పేర్కొన్నారు. ఎంఎస్‌ఎంఈ ఆడిటోరియంలో బాలానగర్‌, సనత్‌నగర్‌ పోలీస్‌స్టేషన్ల పరిధిలోని 34 మంది పాత నేరస్తులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. స్టేషన్‌ హౌస్‌ ఆఫీసర్లు టి. నరసింహరాజు, శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. కొత్త నిబంధనలు సూచిస్తూ నేరస్తులు చట్టానికి లోబడి ఉండాలని, భవిష్యత్తులో ఏ చిన్న నేరం చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సరైన జీవనం సాగించాలని, ఇతర నేరస్తులతో ఎలాంటి సంబంధాలు పెట్టుకోవద్దన్నారు. పోలీసులు ఎప్పుడూ తనిఖీ చేసినా పూర్తిగా సహకరించాలన్నారు. సమావేశానికి హాజరైన వారి వివరాలు, వేలిముద్రలను నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో నేరస్తుల కదలికలు ట్రాక్‌ చేసేందుకు ఈ సమాచారం ఎంతోగానో ఉపయోగపడుతుందన్నారు. సమావేశంలో బాలానగర్‌ డీఐ సత్రమ్‌, సనత్‌నగర్‌ డీఎస్‌ఐ నాగరాజు, ఇతర క్రైం సిబ్బంది పాల్గొన్నారు.